31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 07 జనవరి 2026 | పేజీలు : 8

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి, కోరుట్ల జనవరి 06 :** జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీల పరిధిలో ఓటర్ లిస్టుల్లో ఉన్న లోపాలు అభ్యంతరాలపై చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అలాగే పలు గ్రామాల్లో తాగునీటి అవసరాల దృష్ట్యా కొత్త బోరింగ్లు మంజూరు చేయాలని కోరారు మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించిన నిధులు మంజూరు చేయాలని ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఈజీఎస్‌కు మార్చి ఏఎస్సార్ తండా పాటిమీది తండాలలో గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణం చేపట్టాలనిసూచించారు అదేవిధంగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలని హెల్త్ సబ్ సెంటర్లకుసంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేయాలని విన్నపం చేశారు.

## నయా సర్పంచ్ లూటీ షురూ..!

- కల్లూరు సర్పంచ్ భర్త ఆగడాలు
- సీటూ ఎక్కి ఎక్కగానే దూకుడు
- గెలిచిన నెలకే అక్రమాలు ఐదేళ్ల టార్గెట్ ఎంతనో మరి..?
- ఇంతింత కాదయా చిట్నేని రమేశ్ లీలలు




**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 06 :** గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామంటూ కల్లిబొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకుని తీరా గెలిచాక అడ్డగోలు సంపాదనపై దృష్టి సారిస్తు న్నారు కొందరు ప్రజాప్రతినిధులు. ఆ క్రమంలో కోరుట్ల మండలంలోని కల్లూరు సర్పంచ్ లత భర్త చిట్నేని రమేష్ ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.సర్పంచ్ పీఠమెక్కిన నెల రోజులకే అక్రమ సంపాదనపై కన్నేశారంటే వారి అడ్డగోలు సంపాదన లెక్కలు ఇట్టే అర్థం చేసుకోవచ్చు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచి కుర్చీ ఎక్కిన నెల రోజులకే అరాచకాలకు తెర లేపారంటే... మరి రానున్న ఐదేళ్లల్లో వారి టార్గెట్ ఏ రేంజ్‌లో ఉంటుందో అనేది చర్చానీయాంశమైంది.గ్రామానికి కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడమే గాకుండా గ్రామాభి వృద్ధికి కట్టుబడి ఉంటామని ఎన్నికల్లో హామీలిచ్చి గెలిచిన కల్లూరు సర్పంచ్ లత భర్త చిట్నేని రమేష్ అడ్డంగా దొరికిపోయాడు. వాగులో నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నచిట్నేని రమేష్ లీలలు బయటపెట్టారు కొందరు స్థానికులు. అంతేగాకుండా సొంత జేసీబీతో గుట్టలు తవ్వుతూ తనకు సంబంధించిన

2లో

## అవకాశవాదులు...ఆశపడుతున్నారు అడ్డుకుంటాం

- రాయికల్ మున్సిపాలిటీలో తై బజార్ రద్దు చేస్తాం
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి
- ఉగాదికి నూతన పెన్షన్లు మంజూరు
- హుస్సేన్ సాగర్ తరహా మాదికుంటను మారుస్తాం
- 5కోట్ల నిధులతో ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు
- కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటా
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి





**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 6 :** కష్టకాలంలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ జెండా మోసిన వారికే పార్టీ టికెట్టు దక్కుతుందని అవకాశవాదులు ఆశపడుతున్నారని అడ్డుకుంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లను మాజీ మంత్రి పరిశీలించి అనంతరం పట్టణంలోని విఎస్ గార్డెన్ లో మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేసిన 60 డబుల్ బెడ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి విడతలవారీగా బిల్లులు మంజూరు చేసిందన్నారు.త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులకు 5కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్లు రెండు వేలకు పెంచాలని సూచించడంతో 2000 పెంచినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు లేక తొమ్మిదేళ్లు ప్రజలు ఇబ్బందులు పడ్డారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందించి అందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేసేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలన్నారు.మాదిగ కుంటను మురికి కుంటగా మార్చారని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే మాదికుంటను శుద్ధిచేసి హుస్సేన్ సాగర్ తరహా జల దృశ్యంగా మారుస్తామన్నారు.బోర్నపల్లి బ్రిడ్జితో

2లో

## నోడల్ అధికారులు విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 6 :** జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపల్ పరిధిలో ఎన్నికల నిర్వహణ కొరకు భాగంగా నోడల్ అధికారులకు కేటాయించినవిధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్‌తో కలిసి రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జగిత్యాల,కోరుట్ల,మెట్‌పల్లి,ధర్మపురి, రాయికల్ మున్సిపల్ ఎన్నికల్లో నోడల్ అధికారుకు కేటాయించిన ఆయా విధులను సమర్థవంతంగా నిర్వహిం చాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు మరియు నామినేషన్ కేంద్రాలు మున్సిపాలిటీ వారిగా ఎన్ని ఏర్పాటు చేయాలి మరియు ఎక్కడ ఏర్పాటు చేయాలి అనేది ప్రణాళిక చేసుకోవా లన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్‌ను మరియు నామినేషన్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్లు ప్రత్యక్షంగా సందర్శించాలని, పోలింగ్ సిబ్బంది మరియు ఆర్వోల నియామకం,శిక్షణ అందించడం డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్‌ల ఏర్పాటు, కౌంటింగ్ కేంద్రాల గుర్తింపు,పోలింగ్ స్టేషన్‌ల వద్ద మౌళిక వసతులు,భద్రతా ఏర్పాట్లు,ఎన్నికల కోడ్ అమలు, ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్ర మాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

2లో

## అల్ఫోర్స్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

- హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి



**చురకలు విలేకరి, మల్యాల, జనవరి 6 :** సంక్రాంతి సంబరాలు దేశవ్యాప్తంగా వివిధ పల్లెలలో, పట్టణాల లో కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ చాలా గొప్పగా వేడుకగా నిర్వహించుకోవడం ఒక గొప్ప ఆనవాయితీగా వస్తుందని,నేటికి తరగని ఉత్సాహంతో ఈ సంప్రదాయం అనేది కొనసాగిస్తుండడం చాలా ప్రశంసనీ యమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మల్యాల ఎక్స్ రోడ్డులోని అల్ఫోర్స్ స్కూల్లో పండుగ వాతావరణం తలపించే విధంగా నిర్వహించినటువంటి సంక్రాంతి సంబరాలు మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని, ఈ పండుగ ద్వారా పల్లె వాతావరణం, పల్లెల ప్రాముఖ్యతను తెలుపు తుంద న్నారు.రైతులకు చాలా గొప్ప పండుగని ,అదేవిధంగా మహిళల సైతం ఈ పండుగను చాలా విశిష్టంగా పరిగణి స్తారన్నారు.ఈ పండుగలో ప్రధానమైన టువంటి ముగ్గులు చాలా సృజనాత్మ కంగా ఆకర్షణీయంగా వేస్తారని, పిండివంటలు చాలా రుచికరంగా చేయడమే కాకుండా పేదవారికి పంచి పెట్టడం చాలాగొప్ప అనుభూతి నిస్తుందన్నారు.

2లో

## స్లేట్ హైస్కూల్లో రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు




**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 6 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం రోడ్డు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.జగిత్యాల ఆర్టీవో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హెల్మెట్ ధరించడం,జీబ్రా క్రాసింగ్ నియమాలను ఫాలో అవ్వడం, అధిక వేగంతో దూసుకెల్లడం లాంటివి చేయవద్దని తెలిపారు.విద్యార్థిని, విద్యార్థులకు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రమీల,అసిస్టెంట్ వెహికల్ మోటార్ ఇన్స్పెక్టర్ రియాజ్,పోలీస్ అధికారులు పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి,రాజ్యలక్ష్మి రెడ్డి,ప్రిన్సిపల్ స్వప్న,ఇన్చార్జి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## నయా సర్పంచ్ లూటీ షురూ..!

**మొదటి పేజీ తరువాయి...**ట్రాక్టర్లతో మొరం మట్టి రవాణా చేస్తున్న చిట్నేని రమేష్ అరాచకాలను ఎండ గట్టారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను అడ్డుకుని అధికారులకు సమాచారం ఇచ్చారు.నెంబర్ ప్లేట్ సరిగా లేని ద్విచక్ర వాహనంపై తిరుగుతూ...ఇలాంటి దందాలు యధేచ్ఛగా చేసే చిట్నేని రమేష్ చెరువు కాల్వలను సైతం మింగేస్తాడని ఆరోపించారు స్థానికులు.2 జేసీబీలతో పాటు దాదాపు7-8ట్రాక్టర్లు కలిగి ఉన్న రమేష్..వాగుల నుంచి అడ్డదారుల్లో ఇసుక తీస్తూ అక్రమార్జనకు తెగబడుతున్నాడని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటారనుకుంటే... సర్పంచ్ ఫ్యామిలీ మొత్తం ఊరినే కబలించేటట్లు ఉన్నారనే గుసగుసలు వినిపించినట్లు సమాచారం. స్థానికుల ఫోన్ కాల్‌తో రెవెన్యూ అధికారులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. చిట్నేని రమేష్‌కు చెందిన ఒక జేసీబీతో పాటు మరొక ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఎమ్మార్వో కృష్ణ చైతన్యను చురకలు ప్రతినిధి ఫోన్‌లో వివరణ కోరగా... దీని వెనకాల ఎవరున్నా విడిచిపెట్టే ప్రసక్తిలేదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## నోడల్ అధికారులు విధులు...

**మొదటి పేజీ తరువాయి...**ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాల ఏర్పాటు చేయాలని తెలిపారు.5 మున్సిపాలిటీలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ఆయా మున్సిపాలిటీలను సందర్శించి ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్లతో చర్చించి, తగు సూచనలు అందించి సకద్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేసి ఎన్నికలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు,జిల్లా నోడల్ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## అల్వోర్స్‌లో ఘనంగా .....

**మొదటి పేజీ తరువాయి...** మహిళలు గౌరీ దేవి వ్రతాన్ని ఆచరించి మాంగల్యాన్ని, అష్టైశ్వర్యాలను పొందుతార న్నారు.చెడు మీద మంచి సాగించిన విధంగా, భావి స్త్రరని ఈ పండుగ మన రాష్ట్రంలో మరియు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర , ఆంధ్రప్రదేశ్లో ఆకాశమే హద్దుగా నిర్వహించుకుంటారన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా ప్రాంగణాన్ని అందంగా పల్లె వాతావరణం తలపించే విధంగా అలంకరించి ఆలోచింపజేశారు. సంక్రాంతి పండుగలో ప్రధాన ఘట్టాలైన భోగి,నోములు,భోగి పళ్ళు, మంగళ గౌరీవ్రతం తదితర కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టి పండుగ విశిష్టతను అద్భుతంగా వర్ణించారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అవకాశవాదులు...ఆశపడుతున్నారు అడ్డుకుంటాం

**మొదటి పేజీ తరువాయి...** రాయికల్ పట్టణం వ్యాపారంలో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,రాయికల్ పట్టణ మహిళా అధ్యక్షురాలు మమత,మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నరసయ్య,కడకుంట్ల నరేష్,రాకేష్,షాకీర్, మున్ను,మొబిన్, శ్రీకాంత్, రాజారెడ్డి,నాగరాజు,అశోక్, భూమయ్య, రాజేష్,శివ, తదితరులు పాల్గొన్నారు.

# 1969 ఉద్యమకారుడి చరిత్ర రాసిన కమాన్‌పూర్ జర్నలిస్టు

### -ఆవిష్కరించిన గుత్తా సుఖేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 6 :** తెలంగాణ ఉద్యమంలో సర్వస్వం ధారవోసి కనీసం చిరునామాకు కూడా నోచుకోని ఎందరో ఉద్యమకారుల చరిత్రలను వెలికి తీయాల్సిన అవసరం ఉందని పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తాటికొండ రమేశ్ బాబు అభిప్రాయపడ్డారు. ఆయన 1969 నాటి ఉద్యమకారుడి గురించి రాసిన పుస్తకాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి మిర్యాలగూడలో ఆవిష్కరించారు. "జనహృదయ నేత అన్నభీమోజు ఆచారి" "ఆచారి ఈ వారియర్ ఆఫ్ 1969"అనే పుస్తకాన్ని కమాన్ పూర్ కు చెందిన రచయిత తాటికొండ రమేశ్ బాబు అద్భుతంగా అక్షరీకరించారని.. గుత్తా సుఖేందర్ రెడ్డి.. సిరికొండ మధుసూదనాచారి ప్రశంసించారు. 1969 లోనే అన్నభీమోజు మదనాచారి అలియాస్ ఆచారి నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో తెలంగాణ ఉద్యమాన్ని అద్భుతంగా నడిపారని.. ఖమ్మం తరువాత మిర్యాలగూడనే తెలంగాణ ఉద్యమానికి కేంద్రంగా భాసిల్లిందని.. ఆనాటి అంశాలను మధుసూదనాచారి నెమరు వేసుకున్నారు. ఆచారిలాంటివారు ఇప్పటికీ ఉన్నట్లయితే తనలాంటివారికి రాజకీయాల్లో అవకాశమే లభించి ఉండేది కాదన్నారు మధుసూదనాచారి. తెలంగాణలో సామాజిక ఉద్యమకారుల కు కొదువ లేదు. అలాగే స్వరాష్ట్రం కోసం సర్వస్వం ధారవోసినవారి గురించి ఆరా తీస్తే ఎంతో మంది కనిపిస్తారు. అసలు తెలంగాణ డిమాండ్ తోనే సామాజిక ఉద్యమం ముడివడి ఉందన్న విషయం అర్థం చేసుకోవాలి. తెలంగాణ కోసం 1969లో 369 మంది విద్యార్థులు, యువకులు అసువులు బాసినట్లు చదువుకుంటాం. ఆ 369 మంది ఎవరనేది ఏ ప్రభుత్వం కూడా ఇప్పటికి చెప్పలేకపోయింది. అలాగే మలి దశ ఉద్యమంలో 1200 మందికి పైగా ఉద్యమకారులు ఆత్మాహుతికి పాల్పడ్డారు. అందులో దాదాపు సగం మందిని బలిదానం చేసినట్టుగా అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. మిగతా సగం మంది వివరాలు ఎవరికీ తెలియదు. అంటే తెలంగాణ కోసం లెక్క లేకుండా ప్రాణాలు అర్పించింది ఒకరు.. లెక్కించ డానికి తీరిక కూడా లేనివారు ఇంకొకరు. ఇటీవలి కాలంలో జరిగిన ఆత్మ బలిదానాల లెక్కలే తెలియకపోతే.. 57 ఏళ్ల క్రితం జరిగిన కాల్పుల్లో చనిపోయినవారి వివరాలు వెలికి తీసేది ఎవరు? అందుకే కోదండరాం, జస్టిస్ సుదర్శన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ లాంటివారు.. ఆ విషయంలో సమగ్రమైన అధ్యయనం జరగాలని చాలాసార్లు చెప్పారు. ఈ క్రమంలోనే 3 ఏళ్ల క్రితం నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన ఆనాటి ఉద్యమకారుడు అన్నభీమోజు ఆచారి గురించి పుస్తకం రాసే అవకాశం తనకు లభించిందని సీనియర్ జర్నలిస్ట్ టి.రమేశ్ బాబు చెబుతున్నారు. ఆయన గురించి ఈ తరానికి ఏ కొద్దిపాటి వివరాలు కూడా తెలిసే అవకాశం లేదు. అయితే ఆయన గురించి ఆయన కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న రమేశ్ బాబు.. ఆయన బయోగ్రఫీ గురించి రాయడానికి పూనుకున్నారు. ఏడాదికి పైగా రీసెర్చ్ వర్క్, బుక్ మేకింగ్ ప్రక్రియలతో పుస్తకాన్ని పూర్తి చేశారు. ఈ పుస్తకావిష్కరణకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు, ఆచారి కుటుంబ సభ్యుడు అయిన జనార్ధనాచారి.. ఆచారి కుటుంబ సభ్యులు.. మిర్యాలగూడ ప్రజలు హాజరయ్యారు. ఆవిష్కరణ సభలో పుస్తక రచయిత కృషిని.. మరుగున పడిన ఓ ఉద్యమకారుడి గురించి అరుదైన అంశాలను, ఎంతో అర్థవంతంగా, ఆసక్తికరంగా మలచారని మాజీ స్పీకర్ ప్రశంసించారు. గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా పుస్తక రచయిత కృషిని, చొరవను అభినందించారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన కృష్ణారెడ్డి కుమారుడు మాజీ ఎమ్మెల్యే అయిన విజయసింహారెడ్డి.. ఆచారితో తనకు ఉన్న అనుబంధాన్ని, ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మొత్తమ్మీద ఈ పుస్తకం వల్ల ఆచారి లాంటి అరుదైన వ్యక్తిత్వాన్ని మరోసారి ప్రజల ముందు ఉంచడం జరిగిందని.. ఈ క్రమంలోనే తెలంగాణ కోసం సర్వస్వం ధారవోసిన ఇంకా చాలా మంది ఉద్యమకారుల చరిత్రను గ్రంథస్థం చేయాల్సి ఉందని ఆహూతులంతా అభిప్రాయపడ్డారు. ఇక ఈ పుస్తకం రాసే అవకాశం లభించినందుకు తనకు ఆనందంగా ఉందని.. ఇంకా ఇలాంటివారి చరిత్రలు వెలికి రావాల్సిన అవసరం ఉందని రచయిత టి. రమేశ్ బాబు అభిప్రాయపడ్డారు. ఈ పుస్తకంపై సాహితీవేత్తలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సామాన్య ఔత్సాహికులు తమ అభిప్రాయం తెలపాలని.. నిర్మాణాత్మకంగా సమీక్షించాలని రచయిత విజ్ఞప్తి చేశారు.

### వందేళ్లుగా సమాజ,మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న

# ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్

### -ఆర్ఎస్ఎస్‌ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయండి

### -విద్యావేత్తల సమావేశంలో తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్




**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 6 :** వందేళ్లుగా సమాజ , మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అని, ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ జి అన్నారు. రాష్ట్రీయ సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్లో విద్యావేత్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి, ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘ్ ప్రారంభం నుండి హిందూ సామాజానికి అవసరమైన ప్రతి విషయంలో పనిచేస్తూ వస్తుందన్నారు. సంఘ్ శతాబ్ది సందర్భంగా ఆర్ఎస్ఎస్ సమాజ పరివర్తన ద్వారా దేశ పరమవైభవం సాధ్యమని పంచ పరివర్తన్‌కు పిలుపునిచ్చిందని,స్వయంసేవకులు కుటుంబ ప్రబోధన్,స్వదేశీ, సామాజిక పరివర్తన, పర్యావరణం,పౌరవిదుల పట్ల ఆలోచించే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు సంఘ్ స్థాపకులు డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ ఆత్మవిశ్వాసంతో, దూర దృష్టితో 1925 సంవత్సరంలో విజయదశమి రోజున ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా సమాజ, మాతృ భూమి సేవ కోసం స్వచ్ఛందంగా పనిచేస్తుందన్నారు. భారతదేశ సమస్యలకు మన సమాజంలో ఉన్న అనైక్యతే ప్రధాన కారణమని డాక్టర్ జి భావించారని, ఆ దిశలోనే జాతిని సంఘటితం చేసే కార్యానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సమాజ , దేశహితం గురించి ఆలోచించే వ్యక్తులు దేశం నలుమూలల నుంచి కావాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు.సామాజిక స్పృహ, జాతీయ భావన,సంఘటిత దృష్టి, నిస్వార్థం,తోటి వారి పట్ల ప్రేమ కలిగి ఉండడం,ఈర్ష ద్వేషం లేకుండా ఉండే వ్యక్తుల నిర్మాణం కోసమే ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుంద న్నారు. ఒక గంట శాఖ కార్యక్రమాల ద్వారా సమాజంలోని వ్యక్తుల్లో పరివర్తన తీసుకురావాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ ఇన్నేళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతుంద న్నారు.హిందూ సమాజంలో మన మందరం ఒకే జాతి వారం అనే భావన నిర్మాణం కావాలన్నారు. హిందుత్వాన్ని మతకోణంలో , రాజకీయ కోణంలో ఆలోచించినంత వరకు ఆర్ఎస్ఎస్ ని అర్థం చేసుకోలేమని, ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే ఒక ఆరు నెలలు సంఘంలో వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చిన సర్ సంఘ చాలక్ మోహన్ భగవత్ జీ చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారికరీంనగర్ జిల్లా సంఘచాలకులు సిఏ. నిరంజనాచారి, కరీంనగర్ జిల్లా సహ సంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ తో పాటు విద్యావేత్తలు పాల్గొన్నారు.

# "గంగనాల"కు శాశ్వత పరిష్కారం ద్వారనే "జల సిరి"

**-గంగనాల రైతులకు సాగునీటి "కష్టాలు"**
**-నీటి కోసం సదరు మాట్ బ్యారెజి వద్ద ధర్నా**
**-తూకం అలికీ నీరు అందక మరోమారు అలికిన తూకం శ్రమదానంతో పంటల రక్షణ కు ఆయకట్టు రైతుల ప్రయత్నం...?**
**-నీరు అందకపోతే ఆయకట్టు క్రింద పంటలు గగనమే ...?**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (06) :** గంగనాల అయకట్టుకు సదర్ మాట్ బ్యారెజి నిర్మణంతో అయకట్టుకు గడ్డుకలమే అయ్యే పరిస్థితి నెలకొంది. సదర్ మాట్ భ్యారేజ్ ని 55 గెట్లతో జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ములరాంపుర్,నిర్మల్ జిల్లా మామెడ మండలం పోనుకంటీ గ్రామలలో ని గోదవరి నదిపైన నిర్మాణ చేసి 18 వేల ఎకరాల కు సాగునీటి ని అందచేస్తున్నరు. 1959 లో గోదవరి నది పైన అప్పటి చిన్న నిటిపారుదల మంత్రి జువ్వాడి నర్సింగరావు ప్రారంభం చేసిన గంగనాల అయకట్టు సాగునీటి కోసం రైతులు దర్నలు చేసె పరిస్థితి నెలకొంది.ఇబ్రహింపట్నం, మల్లపుర్ మండలాలకు చెందిన రైతులు సదర్ మాట్ బ్యారెజి ముట్టడించి సాగునిటీ కోసం కష్టాలు ఎండగడుతు దర్నా చేశారు.గతం లో సైతం పంటలు పండించేందుకు కర్షకులలే కార్మికులుగా మారి గోదావరి నది నుండి ఆయకట్టుకు నీరు తెచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. నిత్యం జలకల సంతరించుకునే గంగనాల ప్రాజెక్టు రభి లో నీరు లేక కళతప్పిన నేడు వెల వెల బోతుంది. కాగ గోదావరి జలాలతో బీడు భూముల ను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్వం 1959 లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారులోని గోదావరి నదిపైన సుమారు రెండు మీటర్ల వెడల్పు,2.5 మీటర్ల ఎత్తుతో అడ్డుగోడ (మత్తడి)ని నిర్మించారు.ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని ఆరు గ్రామాలకు చెందిన దాదాపు 2500 హెక్టార్ల వ్యవసాయభూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ నీటిపారుదల పథకానికి రూపకల్పన చేశారు. నిరంతరం నిండుకుండలా తొణికిస లాడుతూ ఆయ కట్టు రైతుల పాలిట కల్పతరువుగా ఉండి ఈ ప్రాజెక్టు ప్రసిద్ధిగాంచింది. అయితే మూడు, నాలుగేండ్లుగా వర్షపాతం ఎక్కువ గా నీరు వచ్చిన స్టోరెజీ లేక పోవటం తో దిగువకు నిరు పొయి గోదావరీ నదిలోకీ చేరుతుంది. ఇటీవల భారీ వర్షాలు కురువడం, గోదావరి ఉధృత ప్రవాహంతో వరదనీటి చేరికతో నిండు కుండను తలపించిన ఖరీఫ్ లో మంచి పంటలు పండగా రైతులు అనదోత్సవం లో ఉండగా రభిలో గంగనాల ప్రాజెక్టు వెలవెల బోవటంతో రైతులు తీవ్ర ఆదోళనలో మునిగారు.దీంతో వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో సంఘం లకు చెందిన సభ్యులు,రైతులు ఎగువన ఉన్న మైసమ్మ ముల,తునికీ దోరం వద్ద రాతిగోడ, గడ్డీ తో గంగనాల ప్రాజెక్ట్‌కు నిరు తెచ్చె పనీలో శ్రమదానం చేశారు.అంతె కాక గంగనాలప్రాజెక్ట్ తలుపు తుప్పు పట్టి పైకి లేవలేని స్థితిలో ఉడటం,సంబధిత నిటి పారుదల అధికారులు పర్యవేక్షణ లేక పోవటం ఓ వైపు రైతుల పాలిట శాపం గామారి గంగ ప్రాజెక్ట్ క్రింద ఇప్పటికే నారు తుకం వేసెందు రైతులు సిద్దమవుతున్నరు.ఈనేపథ్యంలో నీరులేక ఎగువన జగిత్యాల జిల్లా ములరాంపుర్ -నిర్మల్ జిల్లా పోన్ కల్ గ్రామ శివారు లో నిర్మించిన సదరు మాటు బ్యారేజీ నిర్మణ కాంట్రాక్టు దారులు గంగనాల మాటుకాలువకు వచ్చే పాయ లో రాల్లు చదును చేయటం తో అయకట్టు క్రింద ఉన్న ఇబ్రహింపట్నం మండలం లోనీ వేములకుర్తి, యామపుర్, ఫకిర్ కోండపుర్,మల్లపుర్ మండలం లోనీ నడీకుట,మెగిలిపెట్, ఓబులపుర్,సంగెం శ్రీరాం పుర్,దామరాస్ పెళ్ళీ,వాల్గోండ అయకట్టుకు నిరు అందటం కష్టం గా మారీంది రైతులు విడుతల వారిగా గంగనాల కు నిరుతెచ్చె యత్నం చేయక తప్పటం లేదు. సంబదిత శాఖ అధికారులు స్పందించి సదర్ మాట్ నుండి శాశ్వతం పరిషారం చుపీ అయకట్టు రైతులసాగు ఇక్కట్లు తిర్చాలని డిసెంబర్ 27 న మెట్ పల్లి లో ఆర్డీవో శ్రీనివాస్, జనవరి 04 సదర్ మాట్ బ్యారెజి ని ముట్టడించి ఇరిగేషన్ ఎఇ కవిత కు వినతిపత్రం అందచేసి రైతులు కోరారు.

**శాశ్వత పరిష్కారంతోనే అయకట్టు కు పంటలు**

**గుమ్మల గంగన్న గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేములకుర్తి**



గంగనాల మాట కాలువ కు నీరు వచ్చేందుకు అదికారులు శాశ్వత పరిష్కారం చేయ్యలి వేల ఎకరాలకు నీరు అందక రైతులకు తీవ్ర ఇబ్బంది అవుతుంది. రైతులు తుకం వేసె క్రమంలో నీరు రావడం లేదు. తునోకి దోరం నుండి గ్రామ రైతులు శ్రమాదానం చేసి నీరు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాం.శాశ్వత పరిష్కారం చుడాలి.

**గంగనాల ప్రాజెక్ట్ నీరే మా పోలాలకు ఆధారం**

**గడ్డం శంకర్ రెడ్డి... ఆయకట్టు రైతు యామపుర్**



వేములకుర్తి గంగనాల ద్వారా యామపుర్ గ్రామలలో అదిక సంఖ్య రైతుల పోలాలకు గంగనాల ప్రాజెక్ట్ కాలువనే అధారం ప్రస్తుతం కాలువలో నీరులేక పోవటం తో ఎండకాలంపంట లు ఎలాగో అని అవేదన చెందుతున్నం. సంఘల వారిగా వెళ్ళి పంటలకు నిరు తెచ్చె ప్రయత్నం చేస్తున్నం.సదరుమాట్ బ్యారెజి నుండి నిరు వదిలే చుడాలి.

**శాశ్వత పరిష్కారం ద్వారానే పంటలు పండే అవకాశం**

**సింగని మారుతి... ఆయకట్టు రైతు ఫకిర్ కోండాపుర్**



గంగనాల ఆయకట్టు క్రింద వందల ఎకరాల వరి పంట పొలాలు సాగవుతాయి. ప్రతి సంవత్సరం ఖరీఫ్ రబీ సీజన్ లో అభివృద్ధి కమిటీ సహకారంతో ఆయకట్టు కింద ఉన్న రైతులం కలిసి గంగనాలకు నీరు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం.సంబదిత నిటీ పారుదల ఉన్నతాధికారులు స్పందించి గంగనాల అయకట్టుకు తూము ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చేసి నీరు అందిచేలా చుడాలి.

# కోరుట్లలో సడక్ సురక్ష అభియాన్ అవగాహన సదస్సు

**-మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు రూ.25 వేల జరిమానా ఆరు నెలల జైలు శిక్ష**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల జనవరి6 :** మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులకు రూ.25,000 జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించబడుతుందని అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ (ఏఎంవీఐ) రియాజ్ హెచ్చరించారు మంగళవారం కోరుట్ల పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా సడక్ సురక్ష అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎంవీఐ రియాజ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు అతిక్రమించి మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే చట్టపరంగా తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని సూచించారు అలాగే విద్యార్థు లతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించకూడదని అలాగే సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి అని తెలిపారు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ రియాజ్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది

## కళ్యాణ లక్ష్మి,సి.యం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చురకలు విలేఖరి,మల్లాపూర్ జనవరి 06 :** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయని చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన 25, కళ్యాణ లక్ష్మి, 18 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులకు "వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుతాయని అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడని ఆ పథకాలనే ఇప్పటి ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, ఎంపీడీవో శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు డీలర్ మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ నరసయ్య, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ శరత్ గౌడ్,నర్సయ్య, బైరి రవికుమార్ యాదవ్,రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజాబాట

**-విధ్యుత్ శాఖ డిఈ మధుసూధన్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (06) :** గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మెట్ పల్లి విధ్యుత్ శాఖ డిఈ మధుసుధన్ అన్నారు.ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యుత్ సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి, స్థానికులను సమస్యలు అడిగితెలుసుకున్నారు. గ్రామాలలో విద్యుత్ లోవోల్టేజీ సమస్యలు రాకుండా అవసరమైన మేర ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇళ్లపై ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని, వేలాడుతున్న వైర్లను సవరించాలని అన్నారు. వేలాడుతున్న వైర్లను సరిచేసేందుకు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు.రైతులు కెపాసిటర్లు ఎర్పాటు చేసుకోవలని,విధ్యుత్ మరమ్మతుల సమయంలో జాగ్రత్తలు పాటించాలి సుచనలు చేశారు. గ్రామంలో ని విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఏడిఈ జక్కుల అమరేంధర్ ,ఎఇ సతిష్, సబ్ ఇంజనీర్ రాజేష్ ,సర్పంచ్ బద్దం గోఫి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్,నాయకులు ఉటురి ప్రథిప్,నేమురి సత్యనారాయణ, గుడ రాంరెడ్డి ,లైన్ మెన్ శ్రీధర్ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన లింక్ ఏర్పాటు

## దృశ్య విద్యుత్ సరఫరా నిలిపివేత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని 33/11 కె సబ్‌స్టెషన్ కు వచ్చె 33 కెవి గోదుర్ ఫీడర్ 33 కెవి ఇబ్రహింపట్నం ఇంటర్ లింకింగ్ కొరకు పనులు జరుగుతున్నందున బుధవారం ఉదయం 11:00గంటల నుండి సాయంత్రం 04:00గంటల వరకు విధ్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇబ్రహింపట్నం ఎఇ సతిష్ మంగళవారం పెర్కోన్నారు.ఈసందర్భంగా గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని వేములకుర్తి,బర్దిపూర్, మూలరాంపూర్ గ్రామాల పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు,రైతులు, పౌల్ట్రీ ఫాం,ఇండస్ట్రీ నిర్వహకులు సహకరించలని ఎఇ సతిష్ సుచించారు.

# అడవికి నిప్పు పెట్టడం వల్ల మానవాళి మనుగడకే ముప్పు

**-డీప్యుటీ రెంజ్ అధికారి డి అరుణ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (06) :** అడవికి నిప్పు పెట్టడం వల్ల మానవాళి మనుగడకే పెను ముప్పు వాటిళ్లుతుందని డీప్యుటీ రెంజ్ అదికారి డి అరుణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యలయం అవరణం లో గ్రామస్థులకు,రైతులకు ,అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా అయన మాట్లాడుతు అడవికి వెళ్లే పశువుల, గొర్రెల కాపరులు, అటవీ ఉత్పత్తులను సేకరించే వారివల్ల అడవికి నిప్పు పెట్టడం వల్ల క్రమేణా అటవీ విస్తీర్ణం తగ్గిపోతోందన్నారు.దీనివల్ల ఏటా వర్షపాతం కూడా తగ్గిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అడవులకు నిప్పు పెట్టే వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటయన్నారు.వేసవి కాలంలో అడవిలో జరిగే అగ్ని ప్రమాదాలను నివారించడంపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం, ఉపసర్పంచ్ బర్మా మల్లయ్య, బిట్అదికారులు గాండ్ల మధు సుధన్,ఎస్ ప్రథిప్,వాచర్ బి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌బిఎమ్ జూనియర్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం



**చురకలు ప్రతినిధి,కోరుట్ల జనవరి 06 :** కోరుట్ల పట్టణంలోని పి.బి. గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించిన పిఆర్‌బిఎమ్ జూనియర్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు పట్టుదలతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ కష్టపడి చదివిస్తున్నారని ప్రశంసించారు రానున్న పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొంటూ శ్రద్ధగా చదవాలని విద్యార్థులకు సూచించారు విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని సమాజంలో గుర్తింపు పొందేందుకు విద్యే ప్రధాన ఆయుధమని ఆయన తెలిపారు కులం, మతం అనే తేడాలు లేకుండా అందరూ సమానమేనని ఐక్యతతో ముందుకు సాగినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్య మవుతుందని అన్నారు రానున్న రోజుల్లో దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు ఈ సమావేశంలో కళాశాల యాజమాన్యం అధ్యాపకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలి

**-అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి**
**-బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్‌ని బలోపేతం చేయాలి**
**-జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 6 :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో మహిళా కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు, చైర్మన్ పీఠం కైవసమే లక్ష్యంగా ప్రతి మున్సిపాలిటీలో ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమా వేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం కు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ హాజరై, జిల్లాలో మహిళా కాంగ్రెస్ కార్యక్రమల పనితీరు, భవిష్యత్ కార్యాచరణ, మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ పాత్ర, సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి,బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ బలోపేతం తదితర అంశాలపై సమావేశంలో చర్చించగా,అధ్యక్షురాలు విజయలక్ష్మి నివేదిక సమర్పించి, వివరించారు.అనంతరం విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో క్షేత్రస్థాయిలో జిల్లా వ్యాప్తంగా లక్ష్యం మేరకు మహిళలు, యువతులకు ప్రియదర్శిని ఉడాన్ పథకంలో భాగంగా సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి చేయడం తో పాటు మహిళా ఆరోగ్యం, మహిళల కు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమలను సైతం వివరించమని తెలిపారు. మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నామని పట్టణ, మండలం కమిటీలా సమన్వయముతో క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ బలోపేతం కు చర్యలు గైకొంటున్నామన్నమని ఆమె తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం లో మున్సిపల్ ఎన్నికల నాగరా మోగే పరిస్థితి లో ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జగిత్యాల జిల్లాలో మహిళా కార్యాచరణ సిద్ధం చేసి, ప్రణాళికతో ముందుకు సాగే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు, ప్రతి మున్సిపల్ లో చైర్మన్ పీఠం కైవసమే లక్ష్యంగా సమిష్టిగా ముందుకు వెళ్తామన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అనెక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెడుతుందని, మహిళా అభ్యున్నతి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళ సాధికారత దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు అండగా నిలిచి, మున్సిపల్ ఎన్నికల్లో ఓటు రూపంగా ప్రజలు తమ మద్దతును తెలియ జేయా లని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జగిత్యాల పట్టణ ప్రెసిడెంట్, పిప్పరి అనిత, కోరుట్ల టౌన్ ప్రెసిడెంట్ కవిత, మెట్ పెల్లి టౌన్ ప్రెసిడెంట్ హరిత,అల్లాల సరిత, పద్మ సింగరావ్, తాటిపర్తి హరిత రెడ్డి, చరిష్మా రెడ్డి, వల్లెపు రేణుక, రూప తదితరులు ఉన్నారు.

# ఉత్సవ కమిటి నియామకం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,జనవరి 6 :** మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామాల్లో ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు జరిగే శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవానికి నూతన ఉత్సవ కమిటీ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లు యాదవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ మేరకు ఉత్సవ కమిటి అధ్యక్షులుగా వేముల స్వామి, ఉపాధ్యక్షులుగా లక్కం గంగాధర్,క్యాషియర్ గుండెల హన్మండ్లు ఎన్నికైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఇందులో లక్కం మధు,లక్కం శ్రీను, లక్కం వెంకటేష్,దేశవేణి మల్లయ్య, దేశవేణి సత్యనారాయణ, బండ భారత్, మొండి భూమేష్, బినవేణి సాయి లను సభ్యులుగా ఉండగా ఈ కార్యక్రమంలో యాదవ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ప్రెస్ క్లబ్,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**చురకలు విలేకరి,రాయికల్,జనవరి 6 :** రాయికల్ పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్‌లో రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మాదక ద్రవ్యాల నిర్మూలన,యువత చైతన్యం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు రాయికల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు వాసరి రవి,కడ కుంట్ల జగదీశ్వర్,కోశాధికారి మచ్చ శేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్,డీస్పీ రఘుచంధర్ హాజరు కానున్నట్లు వారు తెలిపారు.

# పుష్కరాలకు ఏర్పాట్లు పరిశీలన



**చురకలు విలేకరి,మల్లాపూర్,జనవరి 6 :** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గోదావరి పరివాహక ప్రాంతాన్ని పుష్కరఘాట్ నిర్మాణాలకు మంగళవారం ఇరిగేషన్ డిఈ దేవానంద్, ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ గంగాధర్ ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా 2027లో జరిగే పుష్కరాలకు సంబంధించి ఏర్పాట్లను పలు మౌళికవసతులను గ్రామస్థుల ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోల్కొండ కళా,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



**చురకలు విలేకరి,మల్లాపూర్,జనవరి 6 :** మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని సర్పంచ్ దప్పుల పద్మ,నర్సయ్య మంగళవారం మిషీన్‌భగీరథ అధికారులకు సూచించారు. గ్రామంలో ఏఒక్క ఇంటికి మిషిన్ భగీరథ నీళ్లు రావడంలేదని మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ జ్ఞానేశ్వర్,ఆర్ డబ్ల్యూస్ ఏఈ మహేష్ గ్రామానికి విచ్చేయగా సమస్యను పరిష్కరించాలని కోరగా వీలైనంత త్వరలో నీటి ఎద్దడి లేకకుండా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పలత,నర్సయ్య,కార్యదర్శి నారాయణ,ఉపసర్పంచ్ తదితరులున్నారు.

# అంగన్వాడిలో అక్షర అభ్యాసం



**చురకలు విలేకరి,మల్లాపూర్,జనవరి 6 :** గ్రామీణ ప్రాంతాల్లోని 5ఏళ్ల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి పిల్లల ఉన్నతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని, ప్రభుత్వాలు అందించే అవకాశాలను వినియోగించుకోవాలని కుస్తాపూర్ సర్పంచ్ జెల్ల రాజేశ్వర్ పేర్కొన్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకి అక్షరాభ్యాసంతో పాటు బాల అమృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళి, ఉప సర్పంచ్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా "అంగారక చతుర్థి" వేడుకలు

**-గణనాథునికి ఘనంగా పూజలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 6 :** ప్రతి నెలలో పౌర్ణమితి తర్వాత వచ్చే చవితి తిథిని సంకష్టహర చతుర్థి గా పరిగణిస్తారు. ముఖ్యంగా మంగళవారం రోజున వచ్చిన చతుర్థి కి అంగారక చతుర్థిగా ఎంతో విశిష్టత కలిగి ఉంది. మంథని పట్టణంలోని శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో అంగారక చతుర్థి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి చంద్రోదయం సమయం వరకు భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు ఆలయాన్ని శోభాయ మానంగా అలంకరించారు.శ్రీ గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా మంగళవారం గణనాథుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగి పోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. కొత్తగా చతుర్థి దీక్ష తీసుకునేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయస్కారం. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి మోదకులు ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.పుష్య మాసంలో వచ్చిన అంగారక చతుర్థి ఎంతో విశిష్టమైనది. మంథని పట్టణంలోని శ్రీ గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరి ఉండడం ఎంత విశిష్టత కలిగినది.గణపతికి ఇష్టమైన వారం మంగళవారం అలాగే నవగ్రహా ల్లోని కుజ గ్రహ దోషం పోవాలన్న మంగళవారం వచ్చే అంగారక చతుర్థి రోజున "ఓం గం గం గణపతియై నమ "అని స్మరిస్తూ విఘ్నేశ్వరున్ని దర్శించు కుంటే అన్ని సంకటాలు తొలగిపోతాయి .ఏడాదిలో ఒకసారి మంగళవారం వచ్చే చతుర్థి ని అంగారక అంటారు.ఈ రోజున రాత్రి 9.02 నిమిషములకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయస్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.దేవతలలో మొట్ట మొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక( దూర్వాలు) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవు తారు అని శాస్త్రాల్లో పేర్కొనబడింది.ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పు కోవచ్చు.ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్‌గా

# ముఖిద్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

**-ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరిహుజురాబాద్, జనవరి, 06 :** మంగళవారం రోజు ఉదయం హుజురాబాద్ పట్టణానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర వాక్ఫ్ బోర్డు కమిటీ సభ్యుడు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిలి సభ్యులు ఎం ఏకే ముఖిద్ ను రెండవసారి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిలింగ్ సభ్యునిగా భారీ మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రస్థాన్ మేనే జ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిలింగ్ ఎన్నికలు ఈనెల 30 శుక్రవారం రోజున జరుగుతున్న రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిలింగ్ ఎన్నికలలో తిరిగి బార్ కౌన్సిలింగ్ సభ్యునిగా పోటీ చేస్తున్న ఎం ఏ కే ముఖిద్ ను మొదటి ప్రార్ధనత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని కోర్టులో పనిచేస్తున్న అడ్వకేట్లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు ప్రచారం చేస్తూ హుజురాబాద్ పట్టణంలో ఎంఎ హుస్సేన్ భవనానికి వచ్చిన రాష్ట్ర హైకోర్టు సీనియర్ అడ్వకేట్లు ముఖిద్ ఖురేషి మహమ్మద్ అంజత్ రాష్ట్ర బార్ కౌన్సిలింగ్ సభ్యులు ఎంఏకె ముఖిద్‌ను హుజరాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజా హిద్ హుస్సేన్ తోపాటు మొహమ్మద్ జాఫర్ సయ్యద్ జమీల్ అహ్మద్ మహ మ్మద్ ఇర్ఫాన్ మహమ్మద్ అంజత్ మహమ్మద్ యాసిన్ ఖాన్ హుజురాబాద్ జమాతే ఉలేమా అధ్యక్షులు మిర్జా ఇమ్రాన్ బేగ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ షాకీర్ ఆధ్వర్యంలో సీనియర్ హైకోర్టు అడ్వకేట్‌లకు శాలువాలతో పుష్పగుచ్చాలతో స్వీట్లు తినిపించి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనముగా అడ్వకేట్ పట్టా పొందిన అడ్వకేట్లు హైదరాబాద్ల రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్లు తమ యొక్క పేరును నమోద చేసుకునేటప్పుడు అందుబాటు లో ఉండే వ్యక్తి ఎంఎకె ముఖిద్ అందుబాటులో ఉంటారని మీకు ఏదైనా సమస్య ఉన్నట్లయితే ఆ సమస్యల పరిష్కారం కొరకు ముందు వరుసలో ఉండే వ్యక్తి ఎంఏకే ముఖిద్ అని మహ మ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు యువత యువనాయకుడు యువకుల కు అన్నిరకాల పనులు చేసి పెట్టివ్యక్తి ఎంఏకే ముఖిద్‌ను తిరిగి బార్ కౌన్సి లింగ్ సభ్యులుగా రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని అడ్వకేట్లకు ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

# మండలిలో.. హుజురాబాద్ డంపింగ్ యార్డ్ అంశం

**-సిర్సపల్లి డంపింగ్ యార్డ్ ప్రతిపాదన విరమించుకోవాలి**

**-మండలిలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ అంశం శాసనమండలిలో మంగళవారం ప్రస్తావనకు వచ్చింది. ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఈ అంశాన్ని మండలిలో లేవనెత్తారు.డంపింగ్ యార్డులో"వ్యర్థాలను కాల్చడం వల్ల గాలిలోకి విడుదలయ్యే కాడ్మియం, క్రోమియం వంటి రసాయనాలతో వృద్దులు, మహిళలు, చిన్న పిల్లలు ప్రమాదకరమైన రోగాల బారినపడే అవకాశం ఉందన్నారు.సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్‌తో చుట్టుపక్కల గ్రామా లు కూడా కాలుష్యానికి గురవుతారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. డంపింగ్ యార్డ్ నిర్మాణంతో భూగర్భ జలాలు తగ్గుతాయని, భూముల విలువ పడిపోయి రైతులు తీవ్రంగా నష్ట పోతా రని అయన అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఈ ప్రతిపాదన చేసారని, అప్పటి నుండి ప్రజలు,రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని,ప్రభుతం జోక్యం చేసుకుని డంపింగ్ యార్డు ఏర్పాటును విరమించుకోవాలని అయన మండలిలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## కొండూరు రవీందర్‌రావుకు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 06 :** 20 సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) ఛైర్మన్‌గా సేవలందిస్తూ, సహకార రంగాన్ని విశేషంగా అభివృద్ధి చేసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన కొండూరు రవీందర్ రావును సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్‌రెడ్డి మంగళవారం ఘణంగా సన్మానించారు,నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకును లాభాల బాటలో నడిపించి, రైతులు, స్వయం సహాయక సంఘాలు,చిన్న వ్యాపారులకు బలమైన ఆర్థిక అండగా నిలిపిన ఘనత కొండూరు రవీందర్ రావు గారికే దక్కుతుందని సీనియర్ జర్నలిస్ట్ ప్రశంసించారు.సహకార రంగానికి ఆయన చేసిన సేవలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడ సిద్ది రెడ్డి, జర్నలిస్ట్ పెంటం శ్రీనివాస్ లున్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు, మందులు పంపిణీ



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 06 :** వీణవంక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జమ్మికుంట ఆర్బిఎస్కే వైద్యులచే కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలుచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు చర్మ, దంత,రక్తహీనత సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారికి తగిన సలహాలు చేసారు. ఉచితంగా వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అభిలాష్ రెడ్డి,ప్రిన్సిపాల్ కే.రాజిరెడ్డి, ఫార్మసిస్టు రసమయి, ఏఎన్ఎం సరళ, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**-సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 06 :** యువత క్రీడల్లో రాణించాలని హరిదాస్ నగర్ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ అన్నారు, క్రికెట్ ఆడే యువకులకు క్రికెట్ కిట్, వాలీబాల్ ఆడే యువకులకు వాలీబాల్ కిట్ అందించారు.ఈ సందర్భంగా చిర్రం నాగరాజు యాదవ్ మట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని రాష్టస్థాయి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ముందు వరసలో ఉండాలనీ కొరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్,కార్యదర్శి రమేష్,వార్డు మెంబర్ బొల్లు రాజు,నితీష్,గుర్క పర్శరాములు, శ్రీను,దేవయ్య,రాకేష్,రాజయ్య,శంకర్,మహేష్,ఎల్లం,నరేష్,రాజిరెడ్డి,గంగాధర్,య వాదిరెడ్డి,అజయ్,మనోజ్ తధితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యోగుల పిఆర్సి వెంటనే మంజూరు చేయాలి

**-మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,హుజురాబాద్, జనవరి,06 :** రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వం ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన రెండో పి.ఆర్.సిని వెంటనే మంజూరు చేయాలి ఐదు డిఏలు వెంటనే మంజూరు చేయాలి సలండర్ లీవ్ మెడికల్ బిల్లులు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గజిటెడ్ నాన్ గజిటెడ్ ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు క్యాబినెట్ మంత్రులకు విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే మంజూరి చేయవలసిన పి.ఆర్.సి ఇప్పటివరకు మంజూరు చేయక పెండింగ్ పెట్టటం చాలా అన్యాయమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడు మంజూరు చేసిన అప్పుడు డిఏలు ఇవ్వటం జరుగుతుంది కానీ మన రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయి కనుక వెంటనే మూడు డీఏలను వెంటనే మంజూరు చేసి ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు పై ఉందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు 2024 సంవత్సరంలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన వారి యొక్క అన్ని రకాల బిల్లులను వెంటనే మంజూరు చేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఆదుకోవాల్సిన బాధ్యత కూడా మన ముఖ్యమంత్రి ది అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు రాష్ట్రంలో చాలామంది ఉద్యోగులు జిపిఎఫ్ బిల్లులు పెట్టుకొని ఇంకా ఎప్పుడు మంజురవుతాయి అని ఎదురుచూస్తున్నారు మేము మా జీవితంలో నుండి జిపిఎఫ్ ఖాతాలో జమ చేసుకున్న మా యొక్క డబ్బులను ఇవ్వడానికి కూడా ఇన్ని ఇబ్బందులు ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి పట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తాన్య జోక్యం చేసుకొని వెంటనే జిపిఎఫ్ కు సంబంధించిన బిల్లులో అన్నిటిని వెంటనే మంజూరు చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు గతంలో పదవి విరమణ పొందిన రెండు నెలలు లోపు అన్ని రకాల పెండింగ్ బిల్లులు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఇవ్వవలసిన అన్ని రకాల బిల్లులు మంజూరి అయ్యేటి కానీ ఇప్పుడు పదవి విరమణ పొంది సంవత్సరాలు ఎదురుచూసే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ బిల్లుకు సంబంధించిన డబ్బులను మంజూరు చేసినట్లయితే ఆ ఉద్యోగికి సంబంధించిన కుటుంబానికి ఎన్నో రకాల అవసరము ఆ డబ్బులు వస్తాయి అని మహమ్మద్ ముజాహిద్ అన్నారు

# పీపుల్స్ వార్ మాజీ దళ సభ్యురాలు సారక్క మృతి

**-పోరాట జీవితం, జైలు ప్రసవం, చివరకు మౌన వీడ్కోలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 6 :** పెద్దపల్లి జిల్లాపీపుల్స్ వార్ ఉద్యమ కాలంలో సాయుధ పోరాటానికి సాక్ష్యంగా నిలిచిన మరో జీవితం ముగిసింది.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన బందారపు సారక్క అలియాస్ శారద (నిలక్క) సోమవారం తెల్లవారు జామున మైదంబండ తల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సారక్క జీవితం ఒక సాధారణ గ్రామీణ మహిళ నుంచి ఉద్యమంలోకి అడుగుపెట్టిన మహిళా దళ సభ్యురాలిగా,ఆపై తీవ్రమైన గాయాలు,జైలు జీవితం, జైల్లోనే మాతృత్వం,చివరకు ఒంటరి జీవితం వరకు సాగింది.ఆమె కథ నేటి తరానికి ఒక మానవీయ దృశ్యంగా మిగిలిపోయింది.సారక్క అప్పటి పీపుల్స్ వార్ గ్రూప్‌లో ప్లాటూన్ కమాండర్‌గా పనిచేసిన బండారపు మల్లయ్య అలియాస్ చంద్రన్నకు మొదటి భార్య. భర్త అడుగుజాడల్లోనే 1989లో ఆమె కూడా పీపుల్స్ వార్‌లో చేరింది.మదేవపూర్, ఏటూరు నాగారం,మంథని ప్రాంతాల్లోని దళాల్లో సభ్యురాలిగా కొనసాగుతూ ఉద్యమ జీవితం గడిపింది.మంథని ఏరియా దళంలో పనిచేస్తున్న సమయంలో,మలహర్ మండలం కొయ్యూరు అటవీ ప్రాంతంలో రోడ్డు దాటుతున్న క్రమంలో జరిగిన పోలీస్ కాల్పుల్లో సారక్కకు తీవ్ర గాయాల య్యాయి. ప్రాణాపాయ స్థితిలోనూ తప్పించుకున్న ఆమె అటవీ ప్రాంతం లోని ఓ గ్రామంలో కొంతకాలం తలదాచుకుంది.ఈ కాల్పుల్లో ఆమె తల భాగంలో, ముఖ్యంగా కంటి ప్రాంతంలో తీవ్ర గాయం ఏర్పడింది.పార్టీ ఆదేశాల మేరకు అత్యవసర చికిత్స కోసం కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యలో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. అప్పటి ఎస్పీ ఆమె పరిస్థితి విషమంగా ఉందని గుర్తించి మానవతా దృక్పథంతో ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించారు. చికిత్స అనంతరం కోలుకున్న సారక్కను కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించి కరీంనగర్ జైలుకు తరలించారు.జైలు జీవితం ఆమెకు మరో మలుపు తీసుకొచ్చింది. అప్పటికే గర్భవతిగా ఉన్న సారక్క జైలులోనే మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత బెయిల్‌పై విడుదలై స్వగ్రామం మచ్చుపేట చేరుకుని కుటుంబ సభ్యులతో జీవనం కొనసాగించింది.ఈ సమయంలో భర్త చంద్రన్న మాత్రం దళంలోనే కొనసాగగా, అనంతరం మరో దళ సభ్యురాలిని వివాహం చేసుకుని ప్రస్తుతం ఇద్దరూ లొంగిపోయినట్లు తెలిసింది.సారక్క కుమారుడు ప్రస్తుతం భారత ఆర్మీలో జవాన్‌గా సేవలందిస్తున్నాడు.తల్లి మరణ వార్త అందగానే తన పని చేస్తున్న ప్రాంతం నుంచి సోమవారం రాత్రి స్వగ్రామానికి చేరుకున్నాడు. అనంతరం గ్రామస్థుల సమక్షంలో సారక్క అంత్యక్రియలు నిర్వహించారు. అయితే సారక్క జీవిత భాగస్వామిగా ఉన్న చంద్రన్న ఆమె అంత్యక్రియలకు హాజరుకాలేదు.ఇది గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.ఉద్యమం, కుటుంబం,త్యాగం అన్నింటి మధ్య నలిగిపోయిన ఒక మహిళా జీవితం నిశ్శబ్దంగా ముగిసిందని పలువురు గ్రామస్థులు వాపోయారు.సాయుధ పోరాట కాలంలో ఎన్నో కలలు,ఎన్నో ఆశలు మోసుకెళ్లిన సారక్క జీవితం చివరకు అనారోగ్యంతో ముగియడం, ఆమె కథను మరింత హృదయ విదారకంగా మార్చింది.ఆమె జీవితం ఒక వ్యక్తిగత కథగా కాక,ఒక కాలానికి చెందిన మానవీయ సాక్ష్యంగా మిగిలిపోయింది.

# రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన నాఫ్స్కాబ్ మాజీ చైర్మన్

**-నాఫ్స్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 06 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గౌడ కులస్తులు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని నాఫ్స్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సందర్శించారు.ఈ సందర్భంగా కొండూరి రవీందర్రావు మాట్లాడుతూ నల్ల రాతితో చూడ ముచ్చటగా నూతన ఓరవడితో ఆలయ నిర్మాణం చేపడుతున్న స్థానిక గౌడ సంఘం ప్రతినిధులను ఆయన అభినందించారు. ఆయన వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, సర్పంచ్ ఎలగందుల నరసింహులు మాజీ ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి,గౌడ సంఘం అధ్యక్షులు గంట దేవా గౌడ్, ఉపాధ్యక్షులు సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు

## పారిశుద్ధ కార్మికురాలి పాడే మోసిన సర్పంచ్

**-అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 06 :** ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికురాలిగా పనిచేస్తున్న చంద్రకళ సోమవారం విధి నిర్వహణలో ఉండగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మంగళవారం కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు ఏర్పాటు చేయగా సర్పంచ్ ఎలగందుల నరసింహులు పాల్గొని పాడేమోసి మానవత్వాన్ని చాటుకోగా,గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికురాలిగా చంద్రకళకు ఉపాధి కల్పించిన మాజీ సర్పంచ్ నేవూరి మమతా వెంకట్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని ఆమెకు నివాళ్లు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు ,చంద్రకళ కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ మామతా వెంకట్ రెడ్డి ఓదార్చారు.అనంతరం ఆమె మృతదేహాన్ని గిద్ద చెరువు స్మశాన వాటికలో క్రైస్తవ సాంప్రదాయం ప్రకారం ఖననం చేశారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

**- విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ శంకర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 6 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం విలేజ్ అంతర్గంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం విద్యుత్ శాఖ అసిస్టెంట్ అధికారి శంకర్ మాట్లాడుతూ ఆదేశాల మేరకు ప్రతి ఊరిలో ని గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్యల మీద, విద్యుత్ ద్వారా హాని కలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం వివరిస్తూ మీ గ్రామంలో ఇప్పుడు మాకు వివరించినటువంటి మీ సమస్యలు,మిగతాఎలాంటి సమస్యలు ఉన్న మేము తక్షణమే మీ సమస్యను పరిష్కారం చేస్తామని ప్రజలకు తెలుపటం జరిగిందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారి శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారవేణి జ్యోతి,విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ శంకర్,సబ్ ఇంజనీర్,లైన్ ఇన్స్పెక్టర్,లైన్ మెన్‌లు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి పైపులైను మరమ్మతులు చేయించిన సర్పంచ్



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 06 :** వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా మానేరు నది నుంచి మంచినీటి సరఫరా నిలిచిపోయింది.ఇటీవల ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ దాట్ల వీరస్వామి పైపులైను మరమ్మతులు చేయించి తాగునీటి సరఫరా మంగళవారం గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు.సర్పంచుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్బన్ హౌసింగ్ కాలనీలో రెండు వార్డులను ఏర్పాటు చేయాలి

**-డబుల్ ఓట్లను తొలగించి..ఓటర్ జాబితాను సవరించాలి**
**-గ్రామాల్లో ఓటేసి వారి పేర్లు మున్సిపల్ ఓటరు జాబితాలో ఏలా వచ్చాయి..?**
**-జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 6 :** నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో రెండు వార్డులను ఏర్పాటు చేయాలని,డబుల్ ఓట్లను తొలగించాలని ,ఓటర్ జాబితాను సవరించాలని, గ్రామాల్లో ఓటేసి వారి పేర్లు మున్సిపల్ ఓటరు జాబితాలో ఎలా వచ్చాయని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌ను కలిసి మున్సిపల్ ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లను తొలగించాలని,నూకపల్లి డబుల్ బెడ్రూం అర్బన్ హౌసింగ్ కాలనీలో రెండు వార్డులను ఏర్పాటు చేయాలని ఆయన వినతిపత్రం అందించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా జగిత్యాల మున్సిపాలిటీలో జారీ చేసిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను పరిశీలించగా, జగిత్యాల పట్టణంలో ఇటీవలే వీలినం చేసిన నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో నూతనంగా రెండు వార్డులు ఏర్పాటు చేయాల్సి ఉండగా,అధికార యంత్రాంగం పట్టణంలోని 48వార్డుల కు గాను 50 వార్డులను పునర్విభజన చేసి ప్రకటించడంతో పట్టణంలో గందరగోళ పరిస్థితి నెలకొందని,వార్డుల పునర్విభజనను పరిశీలించి తప్పులను సవరించాలన్నారు.ఇటీవలే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ధరూర్, మోతె, తిప్పన్నపేట గ్రామాల్లో ఓటు వేసిన ఓటర్లకు మళ్లీ జగిత్యాల మున్సిపాలిటీ లో ఓటరుగా గుర్తించడం జరిగిందని, ఓటరు డూప్లికేసిని తొలగించాలన్నారు. ఈవిషయాలపై రాష్ట్ర ఎన్నికల సంఘ కమిషనర్ కు లేఖ రాసినట్లు తెలిపారు.



# ప్రతి సర్పంచి ఆ ఊరి బిడ్డగా మన్నన పొందాలి

**-మీ చేతుల్లోనే బహుజన వాద భవిష్యత్తు**
**-ప్రజలను తల్లితండ్రులుగా భావిస్తే పది కాలాలు పదిలం**
**-పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించిన జస్టిస్ చంద్రకుమార్**
**-బహుజన ప్రజాస్వామ్యక వేదిక ఆధ్వర్యంలో సర్పంచులకు సన్మానం**

**చురకలు ప్రతినిధిపెద్దపల్లి,జనవరి 6 :** బహుజన వాద భావజాలాన్ని పల్లెల వరకు విస్తరించాలని జ్ఞానవంతులుగా సాహస వంతులుగాఎదగాలి .ముఖ్యంగా ఆ ఊరిలో ప్రతి ఒక్కరి ఇంటికి బిడ్డగా మారాలి.సర్పంచుల చేతుల్లోనే బహుజన వాదం భవిష్యత్తు ఆధారపడి ఉందని మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బి చంద్రకుమార్ వెల్లడించారు.మంగళవారం పెద్ద పెల్లి జిల్లాకు చెందిన బడుగు బలహీన వర్గాలకు చెందిన సుమారు వందమంది సర్పంచులకు హైకోర్టు చీఫ్ జస్టిస్ బి చంద్రకుమార్‌తో పాటు మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్యగౌడ్‌లు సన్మానించారు.ఈ సమావేశానికి బహుజన ప్రజాస్వామిక వేదిక అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ బి చంద్రకుమార్ మాట్లాడుతూ సర్పంచులకు పంచాయతీరాజ్ చట్టంలోని ముఖ్య అంశములను సర్పంచులకు తెలిపారు సర్పంచులు చట్టాన్ని అనుసరించి పరి పాలన సాగించాలని కోరారు ప్రభుత్వం సర్పంచులపై భారమైన బాధ్యత మోపిం దని చట్టంలో మతసామరస్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఉందని పేర్కొన్నారు ప్రతి సంవత్సరం ప్రభుత్వా నికి ఆడిట్ నివేదిక పంపక పోతే సర్పంచి పదవిని కలెక్టర్ సస్పెండ్ చేయవచ్చనే చట్టం పొందుపరిచారని తెలిపారు అలాగే గ్రామ సభ తో పాటు సాధారణ సమావేశాలు నిర్ణీత గడవలోక పెట్టకుండా గ్రామపంచాయతీ నడుపు తాను అంటే పదవి కోల్పోయే ప్రమాదం కలెక్టర్ చేతుల్లో ఉందని తెలిపారు రెండు నెలలకు ఒకసారి జరిగే గ్రామ సభలో మహిళా సమస్యలను ప్రస్తావించాలని చట్టంలో ఉందని జస్టిస్ బి చంద్రకుమార్ తెలిపారు మహిళా సర్పంచులకు మాత్రం ఆరు నెలలుగా ఆరోగ్య సమస్యలతో బాధపడినట్లయితే సమావేశాలకు రాకున్నా వారి సర్పంచి పదవికి ప్రమాదం లేదని తెలిపారు మహిళలకు మాత్రం సహేతుకమైన ఆరోగ్య కారణాలతో వెసులుబాటు లభిస్తుందని జస్టిస్ చంద్రకుమార్ తెలిపారు. సర్పంచులు తమ గ్రామాలలో ప్రజలపై ప్రేమతో తమ విధానాలను అమలు చేయాలని సూచించారు సర్పంచులుగా గెలిచారంటే ప్రేమతత్వం మీ హృదయాలలో నిలిచి ఉందని ఓటర్లు మీ గ్రామంలో చెప్పినట్లు అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంధ వేణి సునీతతో పాటు ప్రముఖ రచయిత ఏలేశ్వరం వెంకటేశ్వర్లు జిల్లా కాపు సంఘం అధ్యక్షులు సర్పంచ్ రామ స్వామి రైతు సంఘం నాయకులు మల్లన్నతో పాటు వివేక్ పటేల్ భీమోదు సురేందర్ బూతగడ్డ సంపత్ బొడ్డుపల్లి శ్రీనివాస్ మరియు వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు 18 కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.







# హుజురాబాద్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలిగా పత్తి అనిత కృష్ణారెడ్డి

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్ జనవరి 6 :** హుజురాబాద్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలిగా వెంకట్రావుపల్లి సర్పంచ్ పత్తి అనిత కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు.మంగళవారం ఫోరమ్ అధ్యక్షురాలిగా అనితను ఎన్నుకుంటూ..తీర్మానం చేయగా ఆ తీర్మానాన్ని సాయంత్రం పత్రికలకు విడుదల చేసారు.ఈ తీర్మానంలో చెల్పూర్, ఇందిరానగర్, రంగాపూర్, సింగపూర్, మాందాడిపల్లి, తుమ్మనపల్లి, పోతిరెడ్డిపేట,కాట్రపల్లి,అంబెద్కర్ నగర్, కనుగులగిద్ద,ధర్మరాజుపల్లి గ్రామ సర్పంచులు సంతకాలు చేసారు. సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలిగా ఎన్నికైన పత్తి అనిత కృష్ణారెడ్డిని కాంగ్రెస్ నేత ప్రణవ్, కాంగ్రెస్ నాయకులు గూడూరి స్వామిరెడ్డి, నేరెళ్ల మహేందర్‌గౌడ్, కొలిపాక శంకర్,కె ఆర్ భిక్షపతి,సొల్లు బాబు,సొల్లు దశరథం అభినందించారు.



వీరోచిత బ్యాటింగ్‌తో

# కట్టిపడేసిన వెన్నంపల్లి కుర్రాడు

**-విజయ్ హరారే ట్రోఫీలో అమన్ రావు డబుల్ సెంచరీ**
**-ఆయన స్వగ్రామం వెన్నంపల్లిలో సంబరాలు**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)** ఇటీవలే ఐపీఎల్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఎంపికైన సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన క్రికెటర్, హైదరాబాద్ జట్టు బ్యాట్స్ మెన్ పేరాల అమన్ రావు మంగళవారం బెంగాల్ జట్టుతో రాజ్ కోట్ లో జరిగిన విజయ్ హరారే ట్రోఫీలో డబుల్ సెంచరీ చేయడంతో అయన స్వగ్రామంలో సంబరాలు మిన్నంటాయి. గ్రామస్తులు, యూత్ ఈ మ్యాచ్ ను టీవీల్లో వీక్షించారు. ఓపెనర్ గా వచ్చిన అమన్ రావు 154 బంతుల్లో 12 ఫోర్లు, 13 సిక్స్ లతో డబుల్ సెంచరీ సాధించాడు. అయన బ్యాటింగ్‌కు అందరూ మంత్రముగ్దులు కావడమే కాకుండా.. అయన బ్యాటింగ్ తీరును పలువురు ప్రశంసించారు.ఇటీవలే రాజస్థాన్ రాయల్స్ జట్టు అమన్ రావు ను ఎంపిక చేయడంతో అతను వార్తల్లో నిలిచాడు.వెన్నంపల్లికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు మనుమడే అమన్ రావు.అమన్‌రావుతండ్రి మధుకర్ రావు హైదరాబాద్‌లో వ్యాపారవేత్తగా స్థిరపడ్డారు.డబుల్ సెంచరీ చేసిన అమన్‌ను హుజురాబాద్ ప్రాంత వాసులు అభినందిస్తున్నారు.ఐపీఎల్ లోనూ అమన్ విశేషంగా రాణిస్తాడని, రాబోయే కాలంలో టీమ్ ఇండియాలో స్థానం సంపాదిస్తాడన్న విశ్వాసం ఈ ప్రాంత వాసులు వ్యక్తం చేస్తున్నారు.




# మున్సిపల్ పోరులో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్‌రాష్ట్రంలోనే టాప్ మున్సిపాలిటీలుగా హుజురాబాద్,జమ్మికుంట**

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 6 :** కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల్లో సమస్యలు పరిష్కరిస్తోందని, అభివృద్ధికి నిధులు కేటాయిస్తోందని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని అయన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. వార్డుల్లో నెలకొన్న సమస్యలపై గతంలో అనేక వినతులు వచ్చాయని వాటి పరిష్కారానికి ఎస్డిఎఫ్ కేటాయించామని, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు కేటాయించగా ఇందులో హుజురాబాద్, జమ్మికుంట ఉన్నాయని అయన తెలిపారు. ఈ రెండు మున్సిపాలిటీలకు కలిపి రూ. 30 కోట్లు ప్రభుత్వమిచ్చిందని, ఇందులో భాగంగా ముఖ్యమైన పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని తెలిపారు. జమ్మికుంట, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ. 30 లక్షల నిధులు మంజూరయ్యాయని వివరించారు.

**బీజేపీ బి ఆర్ ఎస్ చేసిందేమి లేదు :** ప్రణవ్ మున్సిపాలిటీల్లో పేరుకుపోయిన సమస్యలకు ప్రధాన కారణం బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలేనని ప్రణవ్ ఆరోపించారు. వారిది ఆర్భాటమేనని అభివృద్ధికి మాత్రం నిధులు కేటాయించలేదని అన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టాలని, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో సభా మర్యాదలు పాటించలేదని, అలాంటిది అయన నిలబెట్టిన అభ్యర్థులు మున్సిపాలిటీల్లో ఏం పాటిస్తారని అయన ప్రశ్నించారు. ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్యే కలిసి చీకటి ఒప్పందం కుదుర్చుకుని పనిచేసినా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి కొనసాగించింది అయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం కేటాయించిన నిధులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

